## కోన తిరుణాల ఏర్పాట్లను పర్యవేక్షించిన చవ్వా గోపాల్ రెడ్డి



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న కోన రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి రోజున జరగనున్న కోన తిరుణాల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు, కోనేరు తదితర వాటి మరమ్మత్తుల కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు, తిరుణాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. చీమల వాగుపల్లి సత్య, బద్దెల రాముడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గండికోట లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైసీపీ అధ్యక్షుని కలిసిన యాడికి వైసీపీ మండల నాయకులు



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో యాడికి వైసిపి నూతన మండల కన్వీనర్ ఎం సంజీవరాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ యాడికి వైసీపీ మండల కన్వీనర్ గా ఎంపిక చేసినందుకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం యాడికి మండలంలోని పలు విషయాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, వెంగన్న పల్లి భాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## కొత్త పైప్ లైన్ ద్వారా త్రాగు నీటి సమస్య పరిష్కారం



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి పంచాయతీ పరిధిలోని పిన్నేపల్లి లేఅవుట్, పిన్నేపల్లి గ్రామములో త్రాగునీటి సమస్య ఉండడంతో బుధవారం టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈఈ దేవకుమార్, అయిదవ సచివాలయం పంచాయతీ సెక్రటరీ శోభారాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాజ్ తో కలసి గ్రామంలో పర్యటించి పైప్ లైన్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పాత పైప్ లైన్ ల స్థానంలో కొత్త పైప్ లైన్ నిర్మాణము కొరకు పంచాయతీ నిధులతో వచ్చేవారం కొత్త పైపులైన్ నిర్మిస్తామని గ్రామస్తులకు వారు తెలిపారు. కొత్త పైపులైన్ నిర్మిస్తే గ్రామస్తులందరికీ తాగునీరు సమస్య లేకుండా ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠారెడ్డి, పిన్నేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు విశ్వేశ్వరరావు, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లికి మాఘ పౌర్ణమి ప్రత్యేక పూజలు



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లికి మాఘమాసం పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునవే వేద పండితులు పెద్దమ్మతల్లి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ, గంగా స్నానం, పంచామృతాభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, కుంకుమా-ర్చన, రకరకాల పూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాది కార్యక్రమాలు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## ఘనంగా చెన్నమయ్య స్వామి కళ్యాణం



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని రామన్న గుడిసెలు గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నమయ్య స్వామి ఆలయంలో మాఘమాసం పురస్కరించుకొని ఆలయ కమిటి సభ్యులు, భక్తాదులు, దాతల సం-శయ సహకారములతో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నమయ్య స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు , లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ప్రధాన అర్చకులు హరిస్వామి ఆధ్వర్యములో వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఆచార సాంప్రదాయాల ప్రకారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాడికి సీఐ ఈరన్న ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు

## జేబీఎన్ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాడిపత్రి విద్యుత్ శాఖ ఏ.డి, ఏ.ఏ.ఓ, ఏ.ఈ,





తాడిపత్రి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణ విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారము ఉదయము జేబీఎన్ న్యూస్ మరియు అనంత ప్రభ దిన పత్రిక క్యాలెండర్ ను తాడిపత్రి విద్యుత్ శాఖ ఏ.డి ప్రభాకర్ రావు, ఏ.ఏ.ఓ ఎస్ నరసప్ప, తాడిపత్రి ఏ.ఈ వీరాంజనేయ రెడ్డి ఆవిష్కరించారు.

క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా తాడిపత్రి విద్యుత్ శాఖ ఏ.ఏ.ఓ ఎస్. నరసప్ప మాట్లాడుతూ... మన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర సేవా విధానాన్ని విద్యుత్ శాఖ బిల్లుల చెల్లింపునకు పూర్తి స్థాయిలో వినియోగ దారులు సులభంగా, ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా వినియోగించే విధంగా బిల్లుల చెల్లింపు విధానాన్ని జే.బీ.ఎన్ న్యూస్ చానల్ మరియు అనంత ప్రభ దిన పత్రిక ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర వహించినదని న్యూస్ చానల్ చేర్మెన్ టి. విజయానంద్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి విద్యుత్ శాఖ ఏ.డి ప్రభాకర్ రావు, ఏ.ఏ.ఓ ఎస్. నరసప్ప, తాడిపత్రి ఏ.ఈ వీరాంజనేయ రెడ్డి, జే.ఈ ప్రదీప్, లైన్ ఇన్ స్పెక్టరు ప్రభాకర్ పాల్గొన్నారు.

## కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

బడ్జెట్ రూపకల్పనపై సీఎం చంద్రబాబుతో మంత్రి పయ్యావుల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారుల భేటీ.

బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సీఎం చంద్రబాబుకు వివరిస్తోన్న మంత్రి పయ్యావుల.ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్న మంత్రి కేశవ్.ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సీఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి.

కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల.ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడి.కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్న ట్లు ఆర్థిక శాఖ.మంత్రి పయ్యావుల వివరించారు.

## బుదిగుమ్మ శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం



బెలుగుప్ప, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం రామసాగరం గ్రామము సమీపాన పెన్నానది ఒడ్డున వెలిసినటువంటి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి వారు భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం గా వెలిసినటువంటి పురాతన దేవస్థానం బుదిగుమ్మ శ్రీఆంజనేయస్వామి వారి రథోత్సవం ప్రతి ఏటా మాఘమాస సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి (హనుమంతరాయ స్వామి) వారికి మాఘ మాస సందర్భంగా విశేష పూజ కార్యక్రమాలు 14-2-2025 తేదీన నుండి ప్రారంభమగును. 15-2-2025 వ తేదీ శనివారం రథోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున భక్తుల జన సమీకరణతో రథోత్సవ కార్యక్రమం జరుగును. 16-2-2025 ఆదివారం స్వామి వారి విశేష పూజా కార్యక్రమాలు, మరియు సుందరకాండ పారాయణం నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి మరియు గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్ పత్రికా విలేకరులకు తెలియజేశారు. 14-2-2025 న శుక్రవారం ఉదయం శ్రీవారికి వేకువజమున శుద్దోదక స్నానం, అనంతరం పంచామృతాభిషేకం, అలంకరణ, అష్టోత్తర కుంకుమార్చన, హనుమాన్ చాలిస్ పారాయణం, ఉదయం 9 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం, నివేదన, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, భక్తులకు అన్నదాన కార్యక్రమం కల్పించడమైనది. మరియు సాయంత్రం శ్రీవారికి ప్రషోద కాలపూజ, కుంకుమార్చన నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మాఘమాసం పురస్కరించుకుని బుదిగుమ్మ ఆంజనేయస్వామి తేరు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లను (అన్నదానం, విద్యుత్, త్రాగునీరు) లాంటి మౌలిక ఏర్పాట్లు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాటలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

15-2-2025 న శనివారం ఉదయం వేకువజమున గంగపూజ, గోపూజ, స్వామివారి శుద్ధోదక స్నానం, పంచామృతాభిషేకంలో అలంకరణ సింధూర కుంకుమా-ర్చన, పుష్ప రచన, శ్రీవారి దర్శనం నివేదన తీర్థ ప్రసాద వినియోగం, ప్రదోషకాల పూజ, శ్రీవారి పల్లకి సేవ, గరుడ స్తంభ దీపారాధన, 4 గంటల 30 నిమిషాలకు శ్రీ ఆంజనే-య స్వామి రథోత్సవం లాగడం జరుగును. భక్తులు స్వామివారి కార్యక్రమములకు ముందుగా చేరుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. రథోత్సవం లాగిన పిదప భక్తులకు ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరుగును. 16-2-2025 న ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజ, శ్రీవారికి అభిషేకం,(15-2-2025 నుండి 16-2-2025 )వరకు రెండు రోజులు పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు సుందరకాండ పారాయణం జరుగును. కావున భక్తులు మాఘమా సందర్భంగా బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి (హనుమంతరాయ స్వామి) వారి సన్నిధి నందు జరుగు రథోత్సవానికి, మరియు విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ పూజ కార్యక్రమాల యందు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి, గ్రామ పెద్దలు, మరియు ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్ స్వామి తెలియజేశా-రు.

## మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు మహేష్ మృతి



ఆత్మకూరు, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఏఐ ఎస్ఎఫ్ నాయకుడు మహేష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ , అనంతపురం జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎం రమేష్, అనంతపురం రూరల్ సహాయ కార్యదర్శి జి. నరేష్, మాజీ ఏ ఐ ఎస్ఎఫ్ నాయకులు కల్లప్ప తదితరులు పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. మహేష్ మృతి చాలా బాధాకరమని అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని మహేష్ చిన్న వయ-సులోనే చనిపోవడం చాలా బాధకరమని కొనియాడారు.

## పిఎఫ్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు



కూడేరు, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని బుధవారం రోజున సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీదేవి మండలంలోని రేషన్ షాపులను (కోడ్ 1214010) ఉదిరిపికొండ-షాప్ నంబర్ 10 , జల్లిపల్లి షాప్ నంబర్ 12, కొర్రకోడు లోని 16 , 27 రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపుల్లోని స్టాక్ నిలువల పరిమాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు బియ్యం, రాగులు, చక్కెర లాంటి సం-రకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారని వాటి పై ఆరా తీశారు. అదేవిధంగా రేషన్ షాపులలోని బియ్యం ఎంత నిల్వ ఉన్నది, ఎన్ని క్వింటాళ్ళు రేషన్ పంపిణీ చేశారు.సంబంధించిన స్టాక్ రిజిస్టర్ల వివరాలను రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్ షాపు వద్ద నోటీసు బోర్డులను తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి, వీఆర్వో లక్ష్మన్న, డీలర్లు ఉన్నారు.

## కొండమీదరాయుడి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శ్రీ కొండమీదరాయుడి స్వామి రథోత్సవ కార్యక్రమంలో తల్లితండ్రులు బండారు రవి కుమార్ బండారు లీలావతి కలిసి, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.పూజలు నిర్వహించి, రథోత్సవాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలకు శ్రీ కొండమీదరాయుడి స్వామివారి కృప, కటాక్షం ఉండాలని, ముఖ్యంగా సకాలంలో వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరుకున్నారు.

## రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు గా సి. నాగప్ప



శింగనమల, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ లో మంగళవారం జరిగిన రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సమావేశం సమావేశంలో సి నాగప్ప జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఎన్నో పోరాటాలలో పాల్గొని అనుభవంతో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నాగప్ప మాట్లాడుతూ... రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు.

## ఆత్మకూరు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎల్ డి ఓ లలితా బాయి



కూడేరు, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని మరియు మండల పరిధిలోని సచివాలయాలను జిల్లా అధికారిని డి ఎల్ డి ఓ లలితా బాయి బుధవారం రోజున పర్యవేక్షించారు. మండల పరిధిలోని సనప, మదిగుబ్బ, బి. యాలేరు ఆత్మకూరు సచివాలయం లను అకస్మికంగా సందర్శించారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇంటిటీ సర్వే, మిస్సింగ్ సిటిజన్ మొదలగు సర్వే లను పరిశీలించి ఈ సర్వేలో 14వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎవరైతే సర్వే చేయించుకొనరో వారికి ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని ప్రభుత్వ పథకాలను అందించడం సాధ్యం కాదని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి. లక్ష్మీ నరసింహ, తహసీల్దారు లక్ష్మీ నాయక్, పంచాయతీ కార్యదర్సులు మహబూబ్ బాష,బాబా ఫకృద్దీన్ తదితరులు పాల్గున్నారు.

## నేడు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై సమావేశం



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నేడు యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి యాడికి పట్టణ ప్రజలు, భక్తులు హాజరై సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కడప జిల్లా వేంపల్లి వాస్తవ్యులు వేల్పుల శేఖర్, భార్య ముని కీర్తి వారి పెళ్లి రోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని వారికి కుటుంబంతో కలిసి అగాపే ఆశ్రమానికి వచ్చి ఆశ్రమంలో ఉంటున్న అందరికీ భోజనాలు సిద్ధపరిచి అన్నదానం చేశారు. కూతురు త్రివిధ, అమ్మ వెంకటలక్ష్మమ్మ, నాన్న రామాంజనేయులు, అత్త విజయలక్ష్మి, మామ ముని ప్రసాద్, బావ మునీంద్ర, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా పెళ్లిరోజు శుభాకాంక్షలు చెప్తూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, ఫిబ్రవరి 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, 21 దంపతుల చేతుల మీదుగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలు అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు